

ఇచ్చోడ: సిరికొండలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



భీంపూర్: రాజీవ్‌నగర్‌లో కారు గుర్తుకు ఓటెయ్యమని వృద్ధురాలిని అడుగుతున్న బీఆర్ఎస్ నాయకులు



నేరడిగొండ: రోల్‌మామడలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# అభివృద్ధిని చూసి ఆదరించండి

- బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్
- విస్తృతంగా గులాబీ శ్రేణుల ప్రచారం




బోథ్: ప్రచారం చేస్తున్న ఎంపీపీ, బీఆర్ఎస్ నాయకులు

బోథ్, అక్టోబర్ 31: సీఎం కేసీఆర్ తొమ్మిదేండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి మరోసారి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని, బీఆర్ఎస్‌ను ఆదరించాలని ఎంపీపీ తుల శ్రీనివాస్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి జాదవ్ అనిల్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ప్రచారంలో పీఏసీఎస్ చైర్మన్ కే ప్రశాంత్, సర్పంచ్ జీ సురేందర్‌యాదవ్, బీ శ్రీధర్‌రెడ్డి, అల్లకొండ ప్రశాంత్, బొడు శ్రీనివాస్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో...

మండలంలోని నారాయణ్‌పూర్, అందూర్, ఖండిపల్లె, మందబొగూడ, కుచ్చిరాలతండా, రఘునాథ్‌పూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. జాదవ్ అనిల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ డీ నారాయణరెడ్డి, సోలంకి సత్యనారాయణ, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ ప్రచారం

ఇచ్చోడ(సిరికొండ), అక్టోబర్ 31 : మండలంలోని గుండి, గుండివాగు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ నిమ్మల ప్రీతమ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు ముండే పాండు, ఎంపీటీసీ గాడ్గె సుభాష్, మాజీ కన్వీనర్ మేరాజ్ అహ్మద్, పీఏసీఎస్ డైరెక్టర్ బద్ధం పురుషోత్తం రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సాబీర్, మాతిన్, సర్పంచ్ సుభాష్ పాటిల్, మాజీ జడ్పీటీసీ కృష్ణకుమార్, అబ్దుల్ అలీమ్, మాజీ ఎంపీటీసీ నర్వాడే రమేశ్, శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ దయాకర్ రెడ్డి, గొనె లక్ష్మి, పాండురంగ్, శివ, రవి, గంగాధర్, గణేశ్, అస్లాం, మహేశ్, ప్రవీన్, సచిన్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిరికొండలో..

సిరికొండ మండలం రాయిగూడ, సుంకిడి, కోసుగూడ, పాండుగూడ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ కారు గురుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సిరికొండ సర్పంచ్ నర్మదాపెంటన్న, ఎంపీటీసీ పర్వీన్ లతీఫ్, సుంకిడి సర్పంచ్ అనిత, రోహిదాస్, పొన్న సర్పంచ్ చంద్రకళ, రాయిగూడ సర్పంచ్ నర్మదాకృష్ణ, ఉపసర్పంచ్ తోకల చందు, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎక్బల్, పీఏసీఎస్ డైరెక్టర్ రాజన్న, నాయకులు జింక లక్ష్మణ్, నర్సయ్య, బొడ్డు రవి, బొడ్డు సురేశ్, దయాకర్, వెంకటేశ్, గుగ్గిల గణేశ్, నెలట్ల రాజు, గుమ్ముల సాయికుమార్, అజ్గర్, నడిపి మల్లేశ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు అండగా ఉండాలి

గుడిహత్నూర్, అక్టోబర్ 31 : రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్న బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు అండగా నిలవాలని సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు అన్నారు. మండలంలోని శాంతాపూర్, గోండ్‌హర్కాపూర్, బెల్లూరి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ప్రజా సంక్షేమ పథకాలను గడప గడపకూ వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు జీ తిరుమల్‌గౌడ్, కుమ్రం శంభు, బీఆర్ఎస్ జిల్లా నాయకురాలు సర్పే సోంబాయి, జాదవ్ రమేశ్, నాయకులు మాధవ్, ఒర్సు మారుతి, వెంకట్‌రావ్, సంజీవ్ ముండె, సంతోష్‌గౌడ్, జంగు, పాటిల్ రాందాస్, రావణ్ ముండె, జాదవ్ భీంరావ్, బేర దేవన్న, ప్రతాప్, పవార్ రవి, తెలంగే మాధవ్, ఆడె గుణవంత్‌రావ్, ససానే సిద్దార్థ్, శ్రీనివాస్‌గౌడ్, సుశీల్, ఖలీల్, చాటే శంభు, ప్రకాశ్ పాల్గొన్నారు.

## బేల్సరీరాంపూర్, రాజీవ్‌నగర్ గ్రామాల్లో ..



బజార్‌హత్నూర్ : గోకొండలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భీంపూర్, అక్టోబర్ 31 : అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని భీంపూర్ జడ్పీటీసీ కుమ్ర సుధాకర్ ప్రజలను కోరారు. భీంపూర్ మండలం బేల్సరీరాంపూర్, రాజీవ్‌నగర్ గ్రామాల్లో బీఆర్ఎస్ జిల్లా ప్రతినిధి ,వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న, బీఆర్ఎస్ మండల కన్వీనర్‌తో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. తెలంగాణ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి ఓటును అభ్యర్థించారు. కార్మక్రమంలో ఎంపీపీ కుడిమెత రత్నప్రభ , రైతు బంధు సమితి మండల కన్వీనర్ అనిల్, సర్పంచ్‌లు మడావి లింబాజీ, హనుమద్దాసు, బాదర్, పెండెపు కృష్ణ, నిమ్మ వేణు, బక్కి అజయ్ యాదవ్, చిన్ను, నాయకులు జీ నరేందర్‌యాదవ్, జహూర్ అహ్మద్, ఎం కల్చాప్‌యాదవ్, షేక్ అఫ్రోజ్, సంజీవ్‌రెడ్డి, ముకుంద సంతోష్, చిట్యాల శంకర్, గుండా ప్రకాశ్, ధరమ్‌సింగ్, రాథోడ్ ఉత్తమ్, నితిన్, గోప మహేందర్ పాల్గొన్నారు.

## నేరడిగొండ మండలంలో..

నేరడిగొండ, అక్టోబర్ 31 : మండలంలోని రోల్‌మామడ, కిష్టాపూర్, శంకరాపూర్ గ్రామాల్లో ఎంపీపీ రాథోడ్ సజన్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి, నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు పెంట వెంకటరమణ, విశాల్‌కుమార్, ఎంపీటీసీ అంబేకర్ పండరి, ఉపసర్పంచ్ దేవేందర్‌రెడ్డి, నాయకులు గాదె శంకర్, మహేందర్‌రెడ్డి, జాదవ్ గణేశ్, హనుమయ్య, లచ్చన్న, మాజీ ఎంపీటీసీ ఉప్పు పోశెట్టి, శ్రీనివాస్‌రెడ్డి, జాదవ్ వసంత్, సురేందర్, ఆత్రం భీంరావ్, మండాడి కృష్ణ, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్, అక్టోబర్ 31: మండలంలోని గోకొండ, మోర్కండి గ్రామాల్లో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లకు పలకరించి కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భూమయ్య, అల్కెగణేశ్, కొత్త శంకర్, సూది నందు, చట్ల ఉత్తమ్, మడిగే రమేశ్, నరేందర్, జయవంత్‌రావ్ పాల్గొన్నారు.

## ప్రజలకు మేలు చేసే ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలి

తాంసి, అక్టోబర్ 31 : ప్రజలకు మేలు చేసే ప్రభుత్వాన్ని గెలుపించుకోవాలని జడ్పీటీసీ తాటిపల్లి రాజు పేర్కొన్నారు. మండలంలోని కప్పర్ల గ్రామంలో ఎంపీపీ మంజులాశ్రీధర్ రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. గ్రామంలో జరిగిన, చేయాల్సి అభివృద్ధిపై గ్రామస్తులకు నాయకులు వివరించారు. ఎన్నికల తర్వాత కావాల్సిన అభివృద్ధి పనులు చేసుకుందామని ఆయన హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు స్వప్న రత్నప్రకాశ్, కేమ సదానందం, వెంకన్న, తూర్పుబాయి యశ్వంత్, అండె అశోక్, అలాలి జ్యోతీనర్సింగ్, కుంట సరిత కేశవ్ రెడ్డి, మునేశ్వర్ భరత్, ఎంపీటీసీలు అశోక్, బీఆర్ఎస్ నాయకులు అరుణ్‌కుమార్, రజినీకాంత్, పరమేశ్, సునీల్, గడుగు గంగన్న, విలాస్ పాల్గొన్నారు.



బోథ్: నారాయణ్‌పూర్‌లో బీఆర్ఎస్ పథకాల గురించి వివరిస్తున్న కన్వీనర్, నాయకులు



గుడిహత్నూర్: శాంతాపూర్‌లో ..



తాంసి: మాజీ జడ్పీటీసీ పులి శ్రీలతకు కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న జడ్పీటీసీ తాటిపల్లి రాజు

## వల్లభాయ్ పటేల్ జయంతి

బోథ్, అక్టోబర్ 31: సొనాలలోని వివేకానంద పాఠశాలలో మంగళవారం సర్దార్ వల్లాభాయ్‌పటేల్ జయంతి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణచైతన్య, ఉపాధ్యాయులు స్నేహిక, సౌమ్య, రజిని, నిత్య, రాజేశ్వరి, దివ్య, యోగిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

బోథ్, అక్టోబర్ 31: జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని బోథ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి బీ హుస్సేన్ సూచించారు. మంగళవారం కోర్టులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డిసెంబర్ 9న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. న్యాయవాదులు కక్షిదారులతో మాట్లాడి కేసులు పరిష్కరించుకునేలా చూడాలన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వామన్‌రావు దేశ్‌పాండే, పంద్రం శంకర్, ఏజీపీ విక్రమ్, న్యాయవాదులు కే సుభాష్, అంగద్‌కేంద్రే, రూపేందర్‌సింగ్, ఆడెపు హరీశ్, దమ్మపాల్, కే విజయ్‌కుమార్, జమీర్ పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యతను కాపాడాలి

బోథ్, అక్టోబర్ 31 : ప్రతి ఒక్కరూ సమైక్యత భావనతో ఉండాలని, సమైక్యతను కాపాడాలని బోథ్ సీఐ భీమేశ్ అన్నారు. వాగ్దేవి కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సమైక్యత దినోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు ఉపన్యాస పోటీలు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సేవ భావన్ని అలవర్చుకోవాలన్నారు. చెడుకు దూరంగా ఉండి లక్ష్యాన్ని సాధించే దిశగా ప్రయత్నించాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు ప్రవీణ్‌కుమార్, కార్తీక్, ముత్యం సతీశ్, ప్రసాద్, మహేశ్, ప్రసాద్, దీప, విద్యార్థులు పాల్గొన్నారు

## వాహనాల తనిఖీ

బోథ్, అక్టోబర్ 31: బోథ్ శాసన సభ నియోజకవర్గ పరిధిలోని ఘన్‌పూర్ అంతర్రాష్ట్ర చెక్ పోస్టు వద్ద మంగళవారం పోలీస్ సిబ్బంది, ఎంపీడీవో సుశీల్ రెడ్డి తనిఖీలు చేపట్టారు. మహారాష్ట్ర వైపు నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. కార్లు, జీపులు, ఆటోలు, లారీలు, బస్సులు, ద్విచక్రవాహనాలను ఆపి తనిఖీ చేశారు. తనిఖీలను వీడియోలో చిత్రీకరించారు. తనిఖీలో పోలీస్ సిబ్బంది, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.